RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 164 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | మంగళవారం , జూన్ 03 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :164 | Rangareddy | Editor: Ganji Venkatesh | Tuesday, June 03, 2025 | Pages:8 | Price: 3/-

## నార్వే చెస్ ఛాంపియన్‌లో గుకేశ్ ఘనవిజయం

- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ, చంద్రబాబు



న్యూఢిల్లీ,జూన్2(పద్మక్రాంతి):

నార్వే చెస్ ఛాంపియన్ షిప్ 2025లో ఘన విజయం సాధించిన తెలుగు తేజం గుకేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు గుకేష్‌కు అఇనందనలు చెప్పారు. గుకేష్ అసాధారణ, అత్యుత్తమ విజయం సాధించినందుకు అభినందనలు.. అని ప్రధాని మోదీ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభినందించారు. నార్వే చెస్ చాంపియన్ షిప్ 2025 పోటీ- 6వ రౌండ్‌లో వరల్డ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై గుకేష్ విజయం అతని ప్రతిభ, అంకితభావాన్ని తెలియచెబుతుందని మోదీ అన్నారు. గుకేష్‌కు ఇలాంటి మరిన్ని అద్భుత విజయాలు సిద్ధించాలని కోరుకుంటున్నానని మోదీ ఆకాంక్షించారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్

# ఎకానమీ లక్ష్యం

హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):

- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మే-యర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా

మిగతా 3 లో





## వైమానిక రవాణా పరిశ్రమలో

# భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

న్యూఢిల్లీ,జూన్2(పద్మక్రాంతి):



అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్

మిగతా 3 లో

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

### 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్

హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు

మిగతా 3 లో

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

- హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్



హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):

బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి

మిగతా 3 లో

## హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

### అవినీతి కేసులపై విచారణలు ఏమయ్యాయి

### కాంగ్రెస్ తీరు వల్లనే ఎందరో విద్యార్థుల బలిదానం

### ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు



హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):

బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును, తాను ఎందుకు కలుసా-మని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆయనను కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు ఈటెల నివాళు లర్పించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎక్కడికి పోయిందని, ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. ఎపి అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ వెలవెలబోతుందని ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధానిని పెద్దన్నఅంటారని, గల్లీకీ వచ్చి విమర్శిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆశలను బిఆర్ఎస్, కాంగ్రెస్ కల్లలు చేసిందని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గట్టె-క్కించడం తథ్యం అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ అణచివేసిందని..

మిగతా 3 లో

## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

- పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ

హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):



ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.

## నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా

### త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి




న్యూఢిల్లీ,జూన్2(పద్మక్రాంతి):

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని, అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి

మిగతా 3 లో

## ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం



- భూభారతి ద్వారా ప్రజల దగ్గరకే అధికారుల రాక
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

జనగామ,జూన్2(పద్మక్రాంతి):

ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో -ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.




## ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

- మూసీ పునరుజ్జీవనకు అధికా ప్రాధాన్యం
- కిటాక్యూషు నగరాభివృద్ధిని పరిశీలించా
- జపాన్ ప్రతినిధి బృందంతో సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):

కితాక్యూషు నగరం ఎకోటౌన్ మోడల్‌తో చాలా ప్రేరణ పొందినట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్‌లోని కితాక్యూషు సిటీ మేయర్ కజుహిసా, జపాన్ బృందంతో ఐటీసీ కాకతీయలో సీఎం సమావేశమయ్యారు. తెలంగాణ, కితాక్యూషు పరస్పర సహకార ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచ భాగస్వామ్యంతో రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళున్నాం. కితాక్యూషు నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. తెలంగాణ-కితాక్యూషు సహకార ఒప్పందం జరగడం సంతోషంగా ఉంది. ప్రస్తుతం మూసీ నది అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టుపై మా దృష్టి ఉంది. రాష్ట్ర యువతకు నైపుణ్య

మిగతా 3 లో

## సంపాదకీయం

## విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస-్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# విద్యారంగ బడ్జెట్ పెరగాలి

- **అప్పడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం**

**న్యూఢిల్లీ,,జూన్2(పద్మక్రాంతి):**

కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్‌లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్‌లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్‌లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్‌లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి. 2014-15 బ్జడెట్‌లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరాస్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం



శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్‌రూములు లేవు. బాత్‌రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు. తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

# యోగా మన ఘన వారసత్వ సంపద





- **యోగాంధ్రలో రోజుకో కార్యక్రమం**
- **ప్రతి ఒక్కరినీ భాగస్వాములనే చేసే లక్ష్యం**
- **ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్2(పద్మక్రాంతి):**

యోగా మన ఘన వారసత్వ సంపద అని.. శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతిఒక్కరూ తమ రోజువారీ టైమ్‌టేబుల్‌లో మొదటి అంశంగా చేసుకోవాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా రోజూ ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం చేపట్టి చైతన్యం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసిస్తున్నారని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని, ఇది దేశానికే గర్వకారణమన్నారు. రాష్ట్రం నలుమూలలకూ యోగా విశిష్టతను చేరువచేసేందుకు ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో రోజూభాగస్వామ్యం కావడం ఆనందం కలిగిస్తోందన్నారు. మన ఆరోగ్య సంరక్షణకు రోజూ ఉదయం సూర్య నమస్కారాలు ఎలాగైతే చేస్తామో యోగాలో అది ఒక భాగమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొదటిగా గాంధీ హిల్‌పై నిర్వహించామని, ఇదేవిధంగా ఆదివారం పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. మనం చేసే ప్రతి పనిద్వారా మంచి ఫలితాలు రావడానికి, ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగా ఉపయోగపడుతుందని అన్నారు. జూన్ 21 నాటికి మన జిల్లాలో కొత్తగా పది లక్షల మందికి యోగాను నేర్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయుష్ డిపార్టుమెంట్ 45 నిమిషాల కామన్‌యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని.. ఇందుకు ప్రతిరోజు ఒక థీమ్ పెట్టుకొని యోగా అవగాహన, అభ్యసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ప్రతిఒక్కరూ యోగాను ప్రాక్టీస్ చేసి, మరో పదిమందితో ప్రాక్టీస్ చేయించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

- **దోపిడీ సాగుతున్నా పట్టించుకోని వైనం**

**విజయవాడ,జూన్2(పద్మక్రాంతి):**




ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఏటా హామీలు తప్ప నియంత్రణ జరగడం లేదు. దోపిడా సాగుతున్నా పట్టించుకోని వైనం కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఇటీవలే ప్రకటించారు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సర్కార్ తోడ్పాటుతోనే పిల్లలను చదివించే అవకాశం కలుగుతుంది. ఒక్కో జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు లక్ష మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ లక్షల్లో ఫీజులుకట్టాల్సి ఉంది. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూని ఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ ఫీజులను ఎలాగూ నియంత్రించ లేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెనుభారంగానే మారుతోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లేవారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో చదువు ఖరీదైనదిగా మారింది. గడిచిన దశాబ్ద కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజులను రెడీ చేసుకోవాల్సిందే. వారికి కనీసం సామాజిక బాధ్యత లేకుండా దోపిడీకి గురి చేస్తున్నారు. ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు జీవితంలో స్థిర పడాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు-, కార్పొరేట్‌కు ధారబోస్తున్నారు. ప్రభుత్వం ఫీజులు నియంత్రించాలని కోరుతున్నా పాలకులు పట్టంచుకోవడం లేదు.

# గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించాలి

- **పాఠశాల్లలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి**
- **స్కూలుకో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి**

**నిజామాబాద్,,జూన్2(పద్మక్రాంతి):**

సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్లల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది. ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు. ఇప్పుడు గ్రంథాలయ ఉద్యమం మరోమారు చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## వైమానిక రవాణా పరిశ్రమలో
# భారత్ కీలక పాత్ర

మొదటి పేజీ తరువాయి




పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు– అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు–, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు–బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు–కున్నట్లు– తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు–బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

## 5న కాళేశ్వరంవిచారణకు హాజరు కాలేను

మొదటి పేజీ తరువాయి

తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు– తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## ఉద్యమ వీరుకలు కోటి పురస్కారం
### పాశం యాదగగిరి తదితరులకు అందచేత



**హైదరాబాద్,జూన్2(పద్మక్రాంతి):**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరఫున వారి కుటు–ంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరఫున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

# ఎకోటౌన్ మోడల్‌తో ప్రేరణ పొందాం

మొదటి పేజీ తరువాయి

కల్పించడం మా ప్రాధాన్యత. హైదరాబాద్–కితాక్యూషు మధ్య విమాన కనెక్టివిటీ–కి ప్రయత్నిస్తున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జపాన్ కిటాక్యూషు నగర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఎలా నిర్మించబడుతున్నాయో వివరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు, రాష్ట్ర పురోగతిని వేగవంతం చేయడం కోసం, కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పాటు– చేయడమే మా లక్ష్యం అని సీఎం పేర్కొన్నారు. ఏప్రిల్‌లో జపాన్‌ను సందర్శించిన సమయంలో, కిటాక్యూషు నగర అభివృద్ధిని దగ్గర నుంచి పరిశీలించినట్లు– ఆయన తెలిపారు. ఎకో–టౌన్ మోడల్ నాకు గట్టిగా ప్రేరణనిచ్చింది. ఆ ప్రేరణతో హైదరాబాద్‌లో కూడా అలాంటి మోడల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం అన్నారు. ఈ దిశగా ఇప్పటికే అనేక జపనీస్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం సంతకాలు చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాల లక్ష్యం, పట్టణ ఆవిష్కరణలలో భాగస్వామ్యానికి పునాది కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కిటాక్యూషు–తెలంగాణ సహకార ఒప్పందంపై ఈ రోజు సంతకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రం ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై కేంద్రీకృత దృష్టితో పనిచేస్తోందని చెప్పారు. అలాగే, తెలంగాణ యు–వతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. మా విద్యార్థులు




జపనీస్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి చూపుతున్నారు. జపాన్‌లో అవకాశాలను అన్వేషించాలనుకుంటున్నారు. మీ సహకారంతో వారికి జపనీస్ నేర్పించే అవకాశాలపై పని చేస్తాం అన్నారు. ఇక హైదరాబాద్, కిటాక్యూషు మధ్య ప్రత్యక్ష విమాన కనెక్టివిటీ– ఏర్పాటుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం వెల్లడించారు. మీ నగరం చూపిన నాయకత్వం అభినందనీయం. కిటాక్యూషు అభివృద్ధి నమూనా, తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మన స్నేహం సుదీర్ఘంగా, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

మొదటి పేజీ తరువాయి

హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ–్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాక, హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సె–టైర్లు వేస్తూ – 'నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరఫున పోటీ– చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.



# విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

- అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు

**కరీంనగర్,జూన్2(పద్మక్రాంతి):**

విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు–బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా

మొదటి పేజీ తరువాయి


తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు–చేయడానికి కఇఊః÷ూకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు– తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు–చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ–ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మా–రుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ– ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం




కఇఊః÷ూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవం
## శుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి,ప్రధాని
## అమిత్ షా, చంద్రబాబు

**న్యూఢిల్లీ,జూన్2(పద్మక్రాంతి):**



రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

# హరీష్ రావును కలవాల్సిన అవసరం ఏముంది

మొదటి పేజీ తరువాయి

తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు తరాల ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థులకు నివాళులర్పిస్తున్నట్లు– తెలిపారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అన్ని పార్టీలూ ఏకమై సంఘటితంగా పోరాటం చేశాయి. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు భాజపా అన్ని విధాలుగా సహకరించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లలో నిరంకుశ పాలన చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా అమరుల కుటు–ంబాలకు ఇచ్చిన హామీలను నెరవ–ేర్చలేదు. భారాస పేరు చెప్పి కాంగ్రెస్ తప్పించుకుంది. తెలంగాణ ప్రజల ఆశలను భారాస, కాంగ్రెస్ కల్లలు చేశాయి. ఇక్కడ భాజపా అధికారంలోకి రావడం ఖాయం.. అన్నారు. భారాస నేత హరీశ్‌రావు, నేను ఎందుకు కలుస్తాం? ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? భారాస హయాంలోని ఒక్క అవినీతి, అక్రమాలపైనైనా చర్యలు తీసుకున్నారా అని ఈటల ప్రశ్నించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన చిట్యాల శేఖర్ రెడ్డి తండ్రి పెంటా రెడ్డి, వయస్సు: 53 సం.లు, వృత్తి, వ్యవసాయం, నివాసం మిడ్జిల్ మండలం, మహబుబ్ నగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రం. ఆస్తి షెడ్యూల్: మహబూబ్ నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, గ్రామ శివారులో ఉన్న భూమి సర్వే నెం: 1/%ూ%/1 లో విస్తీర్ణం 1-22 గుంటల గల భూమి. ఇట్టి భూమికి గల హద్దులు తూర్పు : వీరయ్య ఇల్లు, పడమర : గ్రామ పంచాయతీ రోడ్లు, ఉత్తరం : హన్మంత్ రెడ్డి, దక్షిణం : గ్రామ పంచాయితీ రోడ్లు, ఇట్టి పొలము నా క్లయింట్ పూర్వీకుల నుంచి సంక్రమించినది. మరియు భూమిని ఎవ్వరికీ అమ్మలేదు. తాకట్టు పెట్టలేదు. జి.పి.ఏ చేయలేదు. ఎట్టి అన్యాక్రాంతం చేయలేదు. ఇట్టి పొలంపై ఎలాంటి హక్కులు అధికారాలు లేకున్నా యాట నరసింహ తండ్రీ జంగయ్య, అతని అనుచరులు ఇట్టి పొలం ఆక్రమించుకోవాలని పొలంలోకి అక్రమంగా ప్రవేశించుటకు ప్రయత్నిస్తున్నారు. వారిని నివారించుటకు గౌరవ న్యాయస్థానం జడ్చర్ల %ూ.ూ చీ: 202 శీట% 2024 ఇట్టి కేసు పెండింగ్లో వున్నది. కాని ఇట్టి విషయం గోప్యంగా వుంచి తప్పుడు దస్తావేజులతో ఎలాంటి టైటిల్ లేకున్న ఇట్టి పొలం ప్లాట్లుగా చూపిస్తూ అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని నా క్లయింట్ తెలియజేయుచున్నారు. కావున ఇట్టి పొలంపై క్రయ విక్రయాలు జరిపినను %ూవష 52 ుతీఖఅంటవతీ శీటూతీశీజూవతీఎాూెు%. ప్రకారం చెల్లుబాటు కాదని నా క్లయింట్ పై తెలిపిన సర్వే నెం: 1/%ూ%/1 భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ఆస్తి నష్టం చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనుటకు నా క్లయింట్ పూర్తి అధికారం కలదు. ఈ పత్రికా ప్రకటన ద్వారా నా క్లయింట్ విన్నపం మేరకు ప్రకటించనైనది.

ఇట్లు
ఎస్. వెంకటేష్ అడ్వకేట్ ఎం.ఏ (ఎల్.ఎల్.ఎం)
కల్వకుర్తి, నాగర్ కర్నూల్ జిల్లా.
9440223487, 7989298277,

# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నె–రవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిర–స్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు–చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ

నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న

పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ– పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం.

పెరిగిన ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనువ–ుతులు సాధించాం. రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం అని సిఎం వివరించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## పీర్జాదిగూడలో ఘనంగా "తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ"వేడుకలు

- అమరవీరులకు నివాళులర్పించిన పార్టీ శ్రేణులు





**మేడిపల్లి,పద్మక్రాంతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,పార్టీ జెండాను ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు.అదేవిధంగా తెలంగాణ అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.మున్సిపల్ అధికారులు, సిబ్బంది,నాయకులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగం, ఉద్యమ నేత కేసిఆర్ అకుంఠిత దీక్ష, సాహసం ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలంగాణ ప్రజలకు,పీర్జాదిగూడ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్, నిర్మల,ప్రభు,సతీష్,శంకర్ గౌడ్,కిరణ్, నిర్మల,సావిత్రి,సరస్వతి,వాణి, కళ్యాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో ఘనంగా "రాష్ట్ర అవతరణ దినోత్సవ" వేడుకలు

### అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం..

### కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి

### - బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మంద సంజీవరెడ్డి



**మేడిపల్లి,పద్మక్రాంతి**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను,అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొను అమరవీ-రుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ వేలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానం, లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారుల పోరాటం, కెసిఆర్ అకుంఠిత,దీక్ష పట్టుదలతో తెలంగాణ రాష్ట్రం సాధించామని,కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన అభివృద్ధిని,తెలంగాణ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిందని, నేడు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలను నెరవేర్చడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,మాజీ ఎంపిటిసిలు ప్రతాపరెడ్డి, నాగేశ్వరరావు,తెలంగాణ ఉద్యమకారులు,వివిధ డివిజన్ల అధ్యక్ష,కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**గుర్రంపోడు,జూన్ 02(పద్మక్రాంతి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. ఎంతోమంది అమరవీరుల ఆత్మ బలిదానాల వల్ల సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో నిలపడానికి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు వజ్జ ధనుంజయ, కామళ్ళ రాములు,షేక్ సిరాజ్, వేముల యాదయ్య,మర్ల రమేష్,మండలి రాములు,కొండ్రపల్లి గిరి,సల్వాది నగేష్,నాగుల వంచ నాగేశ్వరరావు,ఇనుపాముల రామారావు,దోటి గణేష్, కుందారపు యాదగిరి,వనమాల మహేందర్,ఉపేందర్ రెడ్డి,మేడి లింగయ్య,షేక్ మునీర్,పోలెపల్లి యాదయ్య,ఖాసీం,చిరంజీవి,బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది "కెసిఆర్"ప్రభుత్వమే

## చిల్కానగర్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**ఉప్పల్,పద్మక్రాంతి:**

చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌర-స్తాలో రాష్ట్ర విభవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా,బిఆర్ఎస్ పార్టీ జెండాలను స్థానిక నాయకులతో కలసి పిట్టల నరేష్ ముదిరాజ్ ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నాడు ఒక్కడే కేసీఆర్ మన నీళ్లు, నిధులు,నియామకాలు మనగ్గావాలని ఎన్నో పదవులను త్యాగం చేసి ఉద్యమ బాట పట్టి సకలజనులని ఏకం కేసీఆర్ చచ్చుడో..తెలంగాణ ఒచ్చుడో..అని నిరాహార దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు ఒంచి తెలంగాణ రాష్ట్రన్ని సాధించిన ఘనత బాపు కేసీఆర్ కె దక్కుతుందని ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు ఉద్యమమంలో నా పాత్ర కూడా ఉండడం చాల గర్వకారణమని,మల్లి రాబోయేది మన ప్రభుత్వమేనని బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములమవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్,పల్లె నర్సింగ్ రావు,జల్లి మోహన్,గుడి మధుసూధన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి,ఆకిటి బాల్ రెడ్డి, ఎడ్ల పరమేశ్వర్,మాటేటి కైలాసం, గిరెడ్డి జనార్దన్ రెడ్డి,కొంపల్లి రాజు, కుమార్,సదానంద్ చారి,మంగలి రమేష్,ఉపేందర్,బలరాం మహిళా నాయకురాలు స్వప్న,విజయ,సువర్ణ రేణుక,యువజన నాయకులు మేకల జీవన్,కల్వల సంతోష్ ముదిరాజ్, పాలమాకుల సురేష్,ఆకాష్,యాసరేని నరేష్,పొట్ట వినోద్,పొట్లోలు రాజు,కట్ట వీరారెడ్డి,కల్వల సురేష్,యెల్లబోయిన ప్రవీణ్,బండి లింగన్న ఆటో యూనియన్,ఆటో ట్రాలీ యూనిన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు "నత్తి మైసయ్య" జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారులు,రాజకీయ ప్రముఖులు,అభిమానులు**





**మేడిపల్లి,పద్మక్రాంతి:**

తెలంగాణ ఉద్యమకారుడు,బడుగు బలహీన వర్గాల సేవకుడు,అంబేద్కర్ ఆశయ సాధకుడు,నత్తి మైసయ్య జన్మదిన వేడుకలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి,బొబ్బల లక్ష్మారెడ్డి,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు,పలువురు కాంగ్రెస్ నేతలు,అభిమానులు పాల్గొని నత్తి మైసయ్యని శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ, మతం,కులం,అని తేడా లేకుండా ప్రజా సంక్షేమానికే పనిచేసే ఏకైక నాయకుడు నత్తి మైసయ్య అని, ఇలానే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నత్తి దర్శన్,శంకర్, కళ్యాణ్, శ్రీకాంత్, నాగరాజు,అజయ్ వివిధ కాలనీ నాయకులు,అధ్యక్ష కార్యదర్శులు,యూత్ నాయకులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం





- **జిల్లా కాంగ్రెస్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్**

**రెబ్బెన, జూన్ 2, (పద్మక్రాంతి):**

పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తిర్యాణి మండలంలో సోమవారం తిర్యాణి గ్రామపంచాయతీలో పడిగాల అనూష, చింతపల్లి, గ్రామపంచాయతీలోని నాయకపుగూడలో గంట రమాదేవి, లబ్ధిదారులకు ఎంపీడీవో మల్లేష్, హౌసింగ్ ఏ.ఇ వసంత, అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నాన్నారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, హౌసింగ్ ఏఈ వసంత, సెక్రటరీ రాజేశ్వరి, శ్రీనివాస్, అధికారులు నాయకులు, మండల అధ్యక్షులు చిత్తారిసాగర్ పెరుమళ్ళ వెంకటేశం గౌడ్ యూత్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మేడిశెట్టి శంకర్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మెన దశరథం, బొల్లం శంకర్, పులి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ లోగల ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### పేదోడి సొంతింటి కలల స్వప్నమే

# ఇందిరమ్మ ఇండ్లు



**పద్మక్రాంతి, జూన్ 2(యాచారం):**

యాచారం మండల పరిధిలోని మల్కీజ్ గూడ గ్రామంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారుల కు ఇల్లు నిర్మాణానికి గ్రామ సెక్రటరీ, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిజంగా సొంత ఇళ్ళు లేని పేదవాడికి ఒక సువర్ణ అవకాశం ఇందిరమ్మ ఇళ్లు కు అర్హులైన లబ్ది దారులకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తుందన్నారు.

ఈ పథకాన్ని అమలుచేస్తున్న ముఖ్యమంత్రి కి , గృహ నిర్మాణ మంత్రి కి, స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి లబ్ధిదారులు, నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామ పంచాయతీ సెక్రటరీ మమత ,మాజీ ఉప సర్పంచ్ గౌరారం వెంకట్ రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు కారోబార్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మైలర్ దేవ్ పల్లి బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**




రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో డివిజన్ లో పలు బస్తీలల్లో జాతీయ జెండా మరియు పార్టీ జెండాలు ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మన అధినేత అయిన కెసిఆర్ చావు నోట్ల తల పెట్టి సాధించిన తెలంగాణకు మొదటగా ముఖ్యమంత్రిగా, ఉద్యమనేతనే అయ్యి రాష్ట్రాన్ని అభివృధి పదంలో నడిపి భారత దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రబాగాన నిలిపిన చరిత్ర మన కళ-ృముందే ఉందన్నారు.ఈ వేడుకలో యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, నోముల రాము యాదవ్,డి.రమేష్ ముదిరాజ్,సోమ శ్రీనివాస్ గుప్త,బుదేవి,సరిత మహేష్,అరుణ రెడ్డి,ఎడ్లకాడి సూర్యం,మంచర్ల చిరంజీవి,బండ రాజేష్ యాదవ్,మైసి రెడ్డి,అరుణ్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,జగదీష్,చంద్ర శేకర్ రెడ్డి,ఎమ్.రాజు,కార్తీక్ ముదిరాజ్,ఎస్.అశోక్, బి.ఆర్.సుమన్,ఎడ్లకాడి చంద్ర శేకర్,మోజెస్,కె. జనార్దన్, గౌతమ్ లు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్.



**గుర్రంపోడు:జూన్ 02 (పద్మక్రాంతి ప్రతినిధి)**

గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన అయితరాజు రమేష్-పద్మ దంపతుల కుమారుడు దిలీప్, కుమార్తె శివానీ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం సోమవారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొప్పోలు మాజీ ఎంపీటీసీలు ఆవుల వెంకన్న, శంకర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్గూరి నగేష్ గౌడ్, పగిళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# రెవెన్యూ సదస్సులను జయప్రదం చేయండి

## ▪ రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ బొమ్మ రాములు

పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

రాజేంద్ర నగర్ మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఆయా రెవెన్యూ గ్రామాల పరిధిలోని వార్డు కార్యాలయాలలో రెవెన్యూ సదస్సులను జయప్రదం చేయాలని మండల తహసిల్దార్ బొమ్మ రాములు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించి ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ రెవెన్యూ సదస్సులను జరగనున్నాయన్నారు.భూ భారతి చట్టం క్రింద భూమి సమస్యల పరిష్కారం కోసం ఈరెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని బొమ్మ రాములు తెలిపారు.గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సుల తేదీలు క్రింది విధంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 3వ తేదీన ఉప్పర్ పల్లి, బుద్వేల్ వార్డు కార్యాలయం(60), 4వ తేదీన శివరాంపల్లి జాకీర్, శివరాంపల్లి పైగా వార్డు వార్డు కార్యాలయ(60),ఈనెల 5వ తేదిన సోగ్ బౌలి వార్డు కార్యాలయం(57), ఈనెల 6వ తేదిన హైదర్ గూడ, అత్తాపూర్ వార్డు కార్యాలయం(61),ఈనెల 9వ తేదిన గగన్ పహాడ్,కాటేదాన్ వార్డు కార్యాలయం(59),ఈనెల 10వ తేదిన పల్లె చెరువు, మదన్నగూడ వార్డు కార్యాలయం( 59),ఈనెల 11వ తేదిన మైలార్ దేవ్ పల్లి,లక్ష్మీగూడ వార్డు కార్యాలయం(59),ఈనెల 12వ తేదిన ప్రేమావతి పెట్,బురుక్ దౌలి వార్డు కార్యాలయం(59) యందు రెవెన్యూ సదస్సు జరగనున్నట్లు తహసిల్దార్ తెలిపారు. ప్రతిఆనంద్ఉదవం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ రెవెన్యూ సదస్సుల యందు రెండు టీంలు ఏర్పాటు చేశామన్నారు. టీం 1 యందు మండల తహాసిల్దార్ బొమ్మ రాములు, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి జూనియర్ అసిస్టెంట్ సాంబరాజు, ఆర్.ఎ.సురేందర్,సిఓ పరమేష్ లు, టీమ్ 2 డిప్యూటీ తహసిల్దార్ క్రాంతి కుమార్, అసిస్టెంట్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి. సునీత, జూనియర్ అసిస్టెంట్లు పృథ్వీ, ఆనంద్, డిఓ రవళి సభ్యులుగా హాజరవుతారు.

# 'భూభారతి' రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలి.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా, జూన్ 2,(పద్మక్రాంతి ప్రతినిధి):



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు వీలుగా జూన్ 3 నుంచి అన్ని మండలాలలో గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. సోమవారం ఆర్డీఓలు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పైలెట్ ప్రాతిపాదికన జిల్లాలోని కొందురు మండలంలో గల గ్రామాలలో రెవెన్యూ సదస్సులను జరిపి, క్షేత్రస్థాయి విచారణ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేతరహాలో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించాలని అన్నారు. జూన్ 03 నుండి 23వ తేదీ లోపు రెవెన్యూ సదస్సులను విజయవంతంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ప్రతిరోజూ ఉదయం గం. 9 లకు సదస్సులు ప్రారంభం కావాలని, సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ రెవెన్యూ బృందాలు సకాలంలో గ్రామాలకు చేరుకోవాలని, సదస్సుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఒకటి, రెండు రోజుల ముందే ఆ ప్రాంత రైతులు, ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోట తాగునీరు, సరిపడా కుర్చీలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్ ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారు లకు సహకరించేలా హెల్ప్ డెస్క్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు దాఖలు చేసేలా చూడాలని, రిజిస్టర్లలో సమగ్ర వివరాలను నమోదు చేస్తూ, పూర్తి డాటాను కంప్యూటర్ ఆన్లైన్ లోనూ పొందుపర్చాలని ఆదేశించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని తెలిపారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోనిహా వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.హొ సంబంధిత అధికారులు ఎవరైన కావాలని పొరపాట్లు చేస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా,పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతిసమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను పరిరక్షించాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి

# కళ్యాణం మహోత్సవం





పద్మక్రాంతి, జూన్ 2(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాచకొండ దండుమైలారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ రమణమోని. మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ (మాజీ సర్పంచ్) ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణము , శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ నిట్టు శ్రీశైలం,రాచకొండ ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈదులకంటి బాలరాజ్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తుంకోజి సాయికుమార్ చారి, దండుమైలారం బూత్ అధ్యక్షులు చింతల కృష్ణ ముదిరాజ్, ఉదారి శివకుమార్ ముదిరాజ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వస్పరి జంగయ్య (చిరంజీవి) హనుమంతరావు, తాళ్ల గూడెం గాలయ్య, దామ ఎల్లయ్య యాదవ్, రాసాల శివ యాదవ్, తాళ్ల గూడెం రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### నాన వల్ల రమేష్ యాదవ్,నాన వల్ల జంగయ్య యాదవ్,నాన వల్ల మహేష్ యాదవ్

### మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.4,33,000/- లక్షల భారీ విరాళం



కొత్తూరు,జూన్ 02 ( పద్మక్రాంతి ప్రతినిధి):

మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నాన వల్ల జంగయ్య యాదవ్,నాన వల్ల రమేష్ యాదవ్,నాన వల్ల మహేష్ యాదవ్ అన్నారు.కొత్తూరు మండలంలోని ఇముల నర్వ గ్రామంలో నూతన మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పనులకు నాన వల్ల రమేష్ యాదవ్ తన వంతు సహాయంగా రూ. 2,11,000/-అలాగే నాన వల్ల జంగయ్య యాదవ్ 1,11,000/-మరియు నాన వల్ల మహేష్ యాదవ్ 1,11,000/-లక్షల భారీ విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక భావన ఉండాలని అప్పుడే శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరుస్తాయని చెప్పారు. ప్రపంచంలో అన్ని సమస్యలకు పరిష్కారం ఈశ్వరుడు చూపించాడని అందుకే తాను భక్తి మార్గానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తానని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీరాములు యాదవ్,శ్రీను యాదవ్, కుమార్,లింగం, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఏసీపీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ నేతలు



షాద్ నగర్, 2 జూన్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):

షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణను స్థానిక కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సుమారు ఎసిపి కార్యాలయంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం కలుసుకొని శాలువాతో ఏసిపి లక్ష్మీనారాయణను సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి పద్ధతుల పరిరక్షణకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలు పోలీసు శాఖకు ఎంతో సహకారం అందిస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బిజెయంసి కార్యాలయంలో

# జాతీయ జెండా ఆవిష్కరణ






పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా కిస్మత్ పూర్ లోని బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయం యందు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ బి జె ఎం సి కమిషనర్ బి. శరత్ చంద్ర తో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న సిబ్బందికి సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. తదనంతరం మహిళ సంఘ సభ్యులతో తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్త పై అవగాహన ర్యాలీ నిర్వహించి వివేకానంద చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బి. శరత్ చంద్ర ప్రతిజ్ఞ చేయించారు.ఇట్టి కార్యక్రమంలోమాజి-మేయర్,మాజి-కార్పొరేటర్లు, వివిధ కమిటీ సభ్యులు, మేనేజర్ ఈ. మంజులత, డిప్యూటీ ఈఈ జి. యాదయ్య, ఆర్ఓ కె. శివ కుమార్, ఎ ఈఈ వి. రాజ్ కుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది మరియు మహిళ సంఘుల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



పద్మక్రాంతి, జూన్ 2(యాచారం):

జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ గురించి ప్రాణాలు అర్పించిన వారిని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొప్పు బాష మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు కోల్పోతున్నామని ఉద్దేశ్యం తో చాలా మంది పోరాట ఫలితంగా ఏర్పడ్డా తెలంగాణ రాష్ట్రము 10 సంవత్సరాలు తెరాస పాలనలో 16 నెలలకు పైగా కాంగ్రెస్ ప్రభుత్వం లో పూర్తిగా నాశనం అయిందని, తెలంగాణ లో రాబోయేది బిజెపి ప్రభుత్వమని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సత్తా నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపియేనని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి మాజజీ మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్ ,ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రెడ్డి,ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త,రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,యువ మోర్చా, బీసీ మోర్చా అధ్యక్షులు బూతరాజు నాగరాజు, పల్లపు నరేష్ నాయకులు కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్,కుంచారం సందీప్, జపాలా శ్రీనివాస్, రెడ్డి,వంగూరీ సాయి, నితిన్,జపాలా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి అశోక్ కుటుంబాన్ని ఆదుకుంటాం!

## - మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ

పద్మక్రాంతి, జూన్ 2(యాచారం):



ఇందిరమ్మ ఇల్లు రాలేదని తిరిగి తిరిగి చివరికి వేరే వారికీ వచ్చి, తనకు రాలేదని అక్కసుతో ఆత్మ హత్య చేసుకొని మరణించిన చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..ప్రభుత్వం తో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తరువాత ఇదే గ్రామం లో ప్రమాదం లో గాయపడిన సిద్దగోని అంజయ్య ను పరామర్శించి, ఆర్థిక సహాయం చేయడం జరిగింది. నందివన పర్తి గ్రామం లో రాఘవేంద్ర స్వామి తండ్రి గారి చనిపోతే వాళ్ళ కుటుంబాన్ని కూడ పరామర్శించారు అంతకుముందు చింతపట్ల గ్రామం లో బొడ్రాయి పండుగ త్వితీయ వార్షికోత్సవములో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్, రాష్ట్ర నాయకులు కొండా మధుకర్ రెడ్డి, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్,కుమ్మరిగూడెం పురుషోత్తం,రాయకంటి విజయ్ కుమార్ తో పాటు చింతపట్ల గ్రామ కార్యకర్తలు, నందివనపర్తి గ్రామ కార్యకర్తలు మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్ జూన్ 2 (పద్మక్రాంతి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి వేశారు. అదేవిధంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి,మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసాల రాజన్న,అలుగుల సత్తయ్య, జక్కనబోయిన కుమార్,ఆత్మకూరు మహేందర్,కోల శ్రీనివాస్,అర్నే సతీష్,మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,అనిల్ రావు,అలుగుల శ్రీలత,జిలకర మహేష్,పారుపల్లి తిరుపతి,యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్,చంద్ర కిరణ్,గోనె రాజేందర్,ఉప్పరి చంద్రమౌళి,కలీం,పిల్లి సతీష్, మీనయ్య,మని,రవి తదితరులు పాల్గొన్నారు.



## మండల అభివృద్ధి కీ నిధులు మంజూరు చేయాలి


- ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం
- వినతి పత్రం ఇచ్చిన బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి

**కొత్తూరు, 2 జూన్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):**



కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ రైల్వే బ్రిడ్జి నుండి మక్త గూడ వరకు డబుల్ బిటి రోడ్ నిర్వహించాలని, కొత్తూరు మండలంలో కొన్ని గ్రామాల్లో రోడ్లు అస్తవ్యస్థం అయ్యాయి కాబట్టి మండలంలో కావలసిన సి సి రోడ్లకు నిధులు, అలాగే గూడూరు గ్రామంలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి గ్రామంలో వెలుగులు నింపాలని మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ కు హైదరాబాద్ లో వారి నివాసంలో కలిసి పలు అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించారని మహేందర్ రెడ్డి తెలపడం జరిగింది.

## నిత్య శుద్ధానంద స్వామి ఆశ్రమంలో పుణ్య ఆరాధన.



**పద్మక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

జడ్చర్ల మండలంలోని శ్రీకృష్ణ అల్వాల్ పల్లి శివారులోని శ్రీ మలయాళ స్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ నిత్యశుద్ధానంద స్వామి నాలుగవ పుణ్య ఆరాధన నిర్వహించారు. ఈపూజల్లో భాగంగా ఆశ్రమం నుంచి శ్రీ పరమాత్మ నంద స్వామి, వెంకట్ చరణ్ స్వామి, శంకరానంద స్వామి చేత జడ్చర్ల శ్రీనివాస నగర్( కల్వకుర్తి రోడ్డు) అయ్యప్ప స్వామి దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్నందుకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో జయ గోవింద కమిటీకి ప్రశంసా పత్రం అందజేశారు. వేసవికాలం నిరుపయోగం బాలబాలికలకు భగవద్గీత 12 వ అధ్యాయం, 1వ అధ్యాయం, హనుమాన్ చాలీసా, ధ్యాన, ప్రార్థన శ్లోకాలను విహెచ్.పి అనిత ఇంటి వద్ద నేర్పించారు. ఈ చిన్నారులకు రామాయణ భారత బొమ్మల పుస్తకాలను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకరానంద స్వామి, శ్రీ పరమాత్మ నందగిరి స్వామి, వెంకటచరణ్ స్వామి, ఉమ్మంతల మహేశ్వర్, ప్రాణేష్, నాగరాజు, వివిధ ఆశ్రమాలకు చెందిన ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు.

### శంషాబాద్ లో సిపిఐ ఆధ్వర్యంలో
## జాతీయ జెండా ఆవిష్కరణ



**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

తెలంగాణ అవిర్బవ దినోత్సవం సందర్భంగా శంషాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో సి.పి.ఐ అదర్వంలో జాతీయ జెండా అవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యుడు పాను గంట పార్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.యాదగిరి,బాత రాజనర్సింహ్మా,రామ క్రిష్ణ, ఏఐటీయూసీ నాయకులు దత్తు నాయక్,చంద్, అన్నెపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి.







**రంగారెడ్డి జిల్లా, జూన్ 2,(పద్మక్రాంతి ప్రతినిధి):**

రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డికి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి సలహాదారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర అభివృద్దే అమరులకు అసలైన నివాళి అని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆప్యాయంగా పలుకరిస్తూ, అమరవీరుల కుటుంబాలను సత్కరించారు.

జిల్లా జీవన జ్యోతి మహిళ సమాఖ్యకు 80 కోట్ల 02 లక్షల, 89 వేల చెక్కును, మెప్మా ద్వారా జిల్లాలోని 385 మహిళా సంఘాలకు 50 కోట్ల రుణాల పంపిణీ చెక్కును గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు అందజేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు మెమోంటోలు గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి అందజేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు(ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్డీఓ సంగీత తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ముఖ్య అతిధి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు సంబంధించినహాస్టాల్స్ ను





సందర్శించారు. ఈవేడుకల్లో రాష్ట్ర పట్టణ,ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, రాచకొండ పోలీస్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, డీఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ





**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు వర్క్ బుక్కులు, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు ప్రతి విద్యార్థికి నోటుబుక్కులు పంపిణీ సంబంధించి అన్ని పాఠశాలలకు మండల వనరుల కేంద్రం నుండి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ చేతులమీదుగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందజేశారు.సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, మండల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని , ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జూన్ 6వ తేదీ నుండి జయశంకర్ బడిబాట కార్యక్రమం మొదలవుతుందని, బడిబాట కార్యక్రమం లో భాగంగా బడి ఈడు గల విద్యార్థులందరూ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు తమవంతు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని , ప్రభుత్వ పాఠశాలలో అందరూ విద్యార్థులు చేరే విధంగా ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**- శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్**

ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నియమ నిబంధనలో పాటించాలని లేనిచో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ హెచ్చరించారు. శంషాబాద్ మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు నూతన విద్యా సంవత్సరంలో ఆరంభ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసిన, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం దుస్తులు పాఠశాల ఆవరణలో అమ్మినా, వారి పైన శాఖాపరమైన చర్యలు తప్పవని, ప్రతి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల వద్ద వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు నోటీస్ బోర్డు లో ఉంచాలని ఆదేశించారు. శంషాబాద్ మండలంలో ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల వివరాలు మండల వనరుల కేంద్రం నోటీస్ బోర్డులో ఉన్నాయని,అనుమతులు లేకుండా ఎవరైనా పాఠశాలలు నడిపిన వారిపైన ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో
# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి
- కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు




**షాద్ నగర్, 2 జూన్ ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు షాద్ నగర్ పట్టణ కోర్టు కాంప్లెక్స్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పట్టణ సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, పట్టణానికి చెందిన పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు హాజరయ్యారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలను ఆలపించగా, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి కుమార్తె స్నిగ్ధ తెలంగాణ గీతాన్ని అద్భుతంగా ఆలపించి అందరినీ ఆనందపారవశ్యంలో ముంచెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నారీకేళం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కోర్టు సిబ్బందితోపాటు, నియోజకవర్గ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల కోర్టు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ఘనంగా జరగడం పట్ల న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి అంతారం నర్సింలు, లైబ్రరీ సెక్రెటరీ బొమ్మగళ్ల రమేష్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ రహమత్, లేడీ రిప్రజెంటేటివ్ జయమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రేపల్లె విజయ్ కుమార్ గౌడ్, పబ్బే శ్రీశైలం, విజయ భాస్కర్, రూప్ సింగ్ తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**పద్మక్రాంతి, జూన్ 2, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిది ):**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్ , నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవ్ రెడ్డి, ఎమ్ ఎల్ సి అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్ , వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పుర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. అంతకుముందు తెలంగాణ అమరవీరులకు ప్రజాప్రతినిధులు, అధికారులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# భక్తిశ్రద్ధతో మైసమ్మ పండుగ వేడుకలు ప్రారంభం

- కొత్తూరు ప్రజలకు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్ష
- పోచమ్మ అమ్మవారి దయతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ప్రార్థన - కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్



**కొత్తూరు, 2 జూన్( పద్మక్రాంతి ప్రతినిధి):**

కొత్తూరు మున్సిపాలిటీలో గ్రామ దేవత మైసమ్మ అమ్మవారి పండుగ వేడుకలు నేడు సాయంత్రం నుండి రేపు ఉదయం వరకు ఉత్సాహంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ కొత్తూరు ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో, కుటుంబసభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా, శ్రేయోభిలాషతో ఉండాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడ్డాయి. అమ్మవారి దయతో గ్రామస్తుల సంక్షేమం, కుటుంబాల అభివృద్ధి కలగాలని కోరుకుంటున్నాను అని కౌన్సిలర్ హేమ దేవేందర్ తెలిపారు.

## బిఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.

### జాతీయ, పార్టీ జెండాలను ఆవిష్కరించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.





**పద్మాక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డా. చర్లకోల్ల లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందుగా శ్రీకాంతాచారి విగ్రహానికి, జ్యోతిరావు పులే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలోజడ్చర్ల చైర్పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్,కౌన్సిలర్స్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**ఆమనగల్లు (పద్మక్రాంతి)**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం ప్రజలు తీర్చుకున్నారని తెలంగాణ చరిత్రలో సోనియా గాంధీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ యాట గీత నరసింహ, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీశైలం, రంగయ్య, మాజీ మండల అధ్యక్షుడు రాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కృష్ణ నాయక్, ధనుంజయ, ఖాదర్, మల్లయ్య, సురేష్ నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ దేవరశెట్టి మహేష్, నాజర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**రామకృష్ణాపూర్ జూన్ 2 (పద్మక్రాంతి):**





రామకృష్ణాపూర్ పట్టణం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రాజీవ్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అదేవిధంగా పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.
అదేవిధంగా పట్టణంలోని సింగరేణి టాగూర్ స్టేడియంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మందమర్రి జిఎం దేవేందర్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మందమర్రి పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు, ఏఐటీయూసీ, సిఐటియు యూనియన్ నాయకులు, వివిధ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.





**పద్మక్రాంతి,జూన్ 2, ఉమ్మడి మహబూబ్ న గర్, జిల్లా బ్యూరో/మిడ్జిల్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో జాతీయ జెండాను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖ సేవలను గురించి వివరించారు. "తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ కీలక భూమిక పోషిస్తోందన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి (డిసి ఆర్బి), శ్రీనివాసులు (ఏఆర్), ఆర్ఐలు కృష్ణయ్య, రవి, నాగేశ్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



### - పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

**పద్మక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇండ్లు సెకండ్ ఫేజ్ లో ఎంపికైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో అతిథులను అలరించాయి. మహిళా సంఘాలకు 10 కోట్ల



రూపాయల చెక్కును, స్త్రీ నిధికి 5 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి, సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వివిధ విభాగాల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి.జానకి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

**ముంబై,జూన్2(ఆర్ఎన్ఎ):**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది. 2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ ప్రక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది.

## శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





**పద్మక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్:**

హైదరాబాద్ పట్టణంలోని చంపాపేట్ లోని శ్రీ ఆకాష్ జూనియర్ కాలేజ్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై. రాజేందర్ రెడ్డి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు..ఇట్టి కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ బృందం పాల్గొన్నారు. అదేవిధంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని చైతన్య భారతి హై స్కూల్ ఆవరణలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు.

## నల్లచెరువులో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



**మాడుగుల, జూన్ 2 (పద్మక్రాంతి)**

మండలంలోని నల్లచెరువు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, ఎస్సీ కాలనీలో, పాఠశాలలో, అంగన్వాడి కేంద్రం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి అమరవీరులకు, ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారులకు నివాళులర్పించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి వెంకట్ రెడ్డి, కట్ట జగన్ మాదిగ, బోదాసు వెంకటేష్, వడ్డేపల్లి నవీన్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు కట్ట జంగయ్య, నీల కృష్ణయ్య, పోతురాజు, రమేష్, వెంకటయ్య ,రాసిక రమేష్, అనిల్ కుమార్, ఎల్లయ్య, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రణాళిక ర్యాలీ




**ఆమనగల్లు (పద్మక్రాంతి)**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేకంగా 100 రోజుల ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రణాళికకు సంబంధించిన ర్యాలీని ఉదయం మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రజల కూడలి ఉన్న చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3 నుంచి రెవెన్యూ సదస్సులు

**ఆమనగల్లు (పద్మక్రాంతి)**

ఆమనగల్లు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ లలిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3 నుంచి 16 వరకు గ్రామసభలు ఆయా గ్రామాల్లో కొనసాగుతాయన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధిత రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ లలిత కోరారు.

## తెలంగాణలో రాబోయేది "కెసిఆర్"ప్రభుత్వమే

- రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బేవని పాండుయాదవ్.

**పద్మక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాబ్యూరో/ మిడ్జిల్ :**



తెలంగాణలో రాబోయేది కెసిఆర్ ప్రభుతవ్వమేనని మిడ్జిల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేవని పాండుయాదవ్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నాడు ఒక్కడే కేసీఆర్ మన నీళు,, నిధులు, నియామకాలు మనకు కావాలని ఎన్నో పదవులను త్యాగం చేసి ఉద్యమ బాట పట్టి సకలజనులను ఏకం చేశారని గుర్తు చేశారు.
కేసీఆర్ చచ్చుడో..తెలంగాణ ఒచ్చుడో..అని నిరాహార దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు ఒంచి తెలంగాణ రాష్ట్రన్ని సాధించిన ఘనత బాపు కేసిఆర్ కె దక్కుతుందని ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# శక్తివంచన లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తాం.

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.

## వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు.





**వికారాబాద్, జూన్ 2, (పద్మక్రాంతి ప్రతినిధి):**

ప్రజా సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవత-రణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలను ఉద్దేశించి అయన మాట్లాడారు... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈసంవత్సరన్నర కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం మరియు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.
తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవడం జరిగిందని పేర్కొన్నారు. ఈలక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని చెప్పారు.
ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని, అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు.
సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల సర-త్వోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకొంటోందని , మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్' పాలసీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 21వేల కోట్ల రూపాయలకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 20 కోట్ల 37 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటిగా మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా ఉచితంగా ప్రయాణించడం ద్వారా కోట్లాది రూపాయలు ఆదా చేయగలుగుతున్నారని ఆయన అన్నారు.
మన జిల్లాలో ఉచిత ప్రయాణం ద్వారా 3 కోట్ల 19 లక్షల రూపాయలను మహిళలు ఆదా చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.
మహాలక్ష్మి పథకం కింద గృహిణులకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం జరుగుతోంది. ఈ పథకం వల్ల రాష్ట్రంలో 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు.
మన జిల్లాలో 1 లక్ష 19 వేల 735 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 358 రైతులకు 849 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని చెప్పారు. రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. జిల్లాలో 1, 603 ఉద్యోగ నియామకాలు పొందినారు. సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను ప్రోత్సహించేందుకు 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఆర్థికి ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఈ విధంగా ఆర్థిక సహాయం పొందిన కొందరు అభ్యర్థులు ఇటీవల జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులు కావటం చాలా ఆనందం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి జానయ్య, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి. వీరేశ్ , పలువురు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఇతరులకు పాల్గొన్నారు.

## ఉన్నత ప్రమాణాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ:
### - రాచకొండ సిపి సుధీర్ బాబు

**రంగారెడ్డి జిల్లా, జూన్ 2, (పద్మకాంతి ప్రతినిధి):**



దేశంలో ఉన్నత ప్రమాణాలు కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అంబర్పేట సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ.. దేశంలో మెట్రోపాలిటన్ సంస్కృతి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరానికి 500 సంవత్సరాల చరిత్ర ఉందని, అన్ని మతాలు, వర్గాల వారిని ఏకం చేసిన ఘనత తెలంగాణకే దక్కుతుందని అని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలకు అత్యధిక ప్రోత్సాహం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, డీసీపీ కార్ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## మార్పుతోనే అభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

మార్పుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా మండలి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త మరియు హానికర చెత్తపై జరిగిన అవగాహన సదస్సులో కమిషనర్ సుమన్ రావు ఒక మార్పు అభివృద్ధికి మలుపు ప్రతిజ్ఞను కమిషనర్ సుమన్ రావు చేయించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మహిళా సంఘాల సభ్యులతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం.



**పద్మక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మిడ్జిల్ రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజు, మండల పరిషత్ ఆఫీస్ కార్యాలయలో ఎంపీడీవో గీతాంజలి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,అఖిలపక్ష రాజకీయ నాయకులు,పాల్గొన్నారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆవరణలో జాతీయజెండా ఆవిష్కరణ.



**పద్మక్రాంతి, జూన్ 2, ఉమ్మడి మహబూబ్ న గర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ మండల కాంగ్రెస్ రాజకీయ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె తిరుపతి జన్మదినం సందర్భంగా సన్మానించిన పాత్రికేయులు.



**పద్మక్రాంతి, జూన్ 2, మిడ్జిల్ :**

మహబూబ్ నగర్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి జన్మదినం సందర్భంగా మిడ్జిల్ మండల కేంద్రంలోని నివాసంలో మండల పాత్రికేయులు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిన్న వయసులోనే గ్రామ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి పదవులు అధిరోహించారని, రాబోయే రోజుల్లో మరింత పరిణతి చెంది రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మహేష్ కుమార్, నిస్సార్ అహ్మద్, బాల్ నారాయణ, ఎం. శ్రీనివాసులు, భీమ్రాజ్ సత్యం గౌడ్, బి. శ్రీనివాసులు, అశోక్, తో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రాజేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు.



**మహేశ్వరం, జూన్ 2, (పద్మకాంతి ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండల కేంద్ర కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, మునగపాటి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, స్వర్ణగంటి సంజీవ, మాజీ సర్పంచ్ బందారు లింగం, వీర్య నాయక్, మిద్దింటి యాదగిరి,రవీనా నాయక్, పోల్కం బాలయ్య, దేశ్ ముక్ సంజయ్,రేవెల్లి చంద్రమౌళి, రంగప్ప, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండలంలోని ఎన్ డీ తాండ, డీజీ తాండ లబ్దిదారులకు రమావత్ నికిత తండ్రి రామావత్ గోపాల్ నాయక్ కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ మేగావత్ రాజు నాయక్, ఉప సర్పంచ్ రమావత్ దేవేందర్ నాయక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, వద్ది శ్రీనివాస్,గోపాల్ తదితరులు ఉన్నారు.

## కోట్ పల్లి మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవం.

**వికారాబాద్, జూన్ 2, (పద్మక్రాంతి):**



కోట్ పల్లి మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను, తెలంగాణ పార్టీ జెండాను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందర అనిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు. ఏఎంసీ మాజీ చైర్మన్ మహేందర్. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్. సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఇందోల్ మాజీ సర్పంచ్ రాంచేందర్, యూత్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, మైనార్టీ ప్రెసిడెంట్ హాజీ మస్తాన్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు.

**వికారాబాద్, జూన్ 2, (పద్మక్రాంతి):**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ. టి.వి. హనుమంత్ రావు, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, పోలీసు సిబ్బందిచే జాతీయ గీతాలాపన జరిగింది. ఈకార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి జానయ్య వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీ వీరేశ్ , పలువురు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఇతరులకు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

### తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్.



**వికారాబాద్, జూన్ 2, (పద్మక్రాంతి):**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ తెలిపారు.ఎన్ఎస్పి ట్రస్ట్ ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేశారు. అంతకు ముందు తాండూరు జయశంకర్ చౌక్ వద్ద ప్రో. ఆచార్య జయశంకర్ కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు హామీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం,గౌరవ భృతి ఇప్పటికి అమలు చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కార్యాచరన చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండల తెలంగాణ ఉద్యమకారులు, వీరమణి, గోవింద్ రావు, శ్రీనివాసరెడ్డి పర్యాద రామకృష్ణ, అబెద్ చౌస్, ఫెరోజ్ఖాన్, దత్తాత్రేయ రావు, కేశవులు , సంజయ్ గౌడ్, ప్రకాశ గౌడ్, జిల్లానీ, ముజీబ్ ఖాన్ రామకృష్ణ, నరేష్, కమల్ ప్రసాద్, భాను, మోఇజ్, రవీందర్, బస్వలింగం, పాషా, వెంకట్ యాదవ్, మల్లేశం, నూరుద్దీన్, చంద్రశేఖర్, నరేష్ గౌడ్, తోటి ఉద్యమకారులు పాల్గొన్నారు.

## చిన్న క్రాంతి కాలనీ అధ్యక్షుడిగా "బాపు రాజు" విజయం

### మేనిఫెస్టోలో పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరుస్తాం: బాపురాజు ప్యానెల్

**మేడిపల్లి,పద్మక్రాంతి:**





బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని చిన్న క్రాంతి కాలనీ అభివృద్ధికి మేనిఫెస్టోలో పెట్టిన 12 అభివృద్ధి కార్యక్రమాలను అమలుపర్చడం కోసం నేను కృషి చేస్తామని చిన్న క్రాంతి కాలనీ నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు బాపు రాజు అండ్ ప్యానెల్ తెలిపారు.ఆదివారం జరిగిన చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీ ఎన్నికలు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ముగిసాయి.ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా బాపు రాజు,ప్రధాన కార్యదర్శిగా రాజేందర్ రెడ్డి,ట్రెజరర్ గా వీరమల్ల శివకుమార్ అధిక మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మా గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్క కాలనీ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు.ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు వివిధ సమస్యల విషయంలో అధికారులతో, నాయకులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు గెలుపొందిన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో సత్కరించారు.అనంతరం బాణసంచా కాల్చి ఊరేగింపు చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు బింగి యోగేష్ యాదవ్ చిన్న క్రాంతి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గవర్నమెంట్ స్కూల్ లో హెడ్మాస్టర్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అలాగే ఖానాపూర్ రైతు వేదికలో కూడా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే గండయ్య,మరియు టిపిసిఎస్ చైర్మన్ తోలుకట్టే కృష్ణ,కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు లింగంపల్లి దేవదాసు,డప్పు రాకేష్, ఎర్రోళ్ల ప్రకాష్, గ్రామ సీనియర్ నాయకులు డాకురు గణేష్, గోదా శంకరయ్య, అలాగే గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్ మధుకర్ రెడ్డి, టీచర్స్ పద్మజ, శివరామిరెడ్డి, నాగమణి,ఆశా వర్కర్స్ జ్యోతి ,కవిత, నీలమ్మ , సంతోష,మరియు గ్రామస్తులు వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు గ్రామ పెద్దలు అందరు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**పద్మక్రాంతి,జూన్ 02 (రాజేంద్రనగర్ ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శంషాబాద్ మండల అభివృద్ధి,మండల రెవెన్యూ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా తెలంగాణను సాధించుకోవడం జరిగిందన్నారు.అందుకు అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎంతో కృషి చేస్తున్నారు. మనందరి సహకారం వారికి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.